క్లుప్తంగా...

ఎదులాబాద్ చెరువును పరిశీలించిన జెడ్పీ చైర్మన్



ఎదులాబాద్ చెరువును పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్: వినాయకసాగర్ ఎదులాబాద్ శ్రీలక్ష్మీనారాయణ చెరువును జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి గురువారం సందర్శించారు. నిమజ్జన ఏర్పాట్లపై అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమార్‌ముదిరాజ్, ఎఫ్‌ఎసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, శేఖర్, శంకర్, శరత్ ఎస్సై శేఖర్ పాల్గొన్నారు.

చీర్యాలలో మేరా మాటి.. మేర దేశ్



చీర్యాలలో మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమం

కీసర: చీర్యాల గ్రామంలో మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం సర్పంచ్ తుంగ ధర్మేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ఇంటి యజమానుల నుంచి మట్టి సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాస్కర్, వార్డు సభ్యులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మొక్కలు అందజేస్తున్న కౌన్సిలర్ భవానిగౌడ్

మేడ్చల్: పట్టణంలోని 18వ వార్డులో వార్డు కౌన్సిలర్ భవాని రాఘవేందర్‌గౌడ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. వార్డులోని ప్రతి ఇంటి ముందు రెండేసి మొక్కలను నాటి వాటిని సంరక్షించి పెంచాలని కోరారు. హరిత హారంలో వార్డు ప్రజలు పాల్గొని రోడ్ల వెంబడి, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ ఏఈ జ్ఞానేశ్వర్, ఆర్పీ లోలాక్షి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్ క్యాంప్



పోచారం: అన్నోజిగూడలోని దివ్యాంగుల కాలనీలో హైదరాబాద్–2 డిపో అధికారులు గురువారం బస్‌పాస్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో అధికారి శివరాజు మాట్లాడుతూ.. దివ్యాంగుల సౌకర్యార్థం క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీ ఛాలెంజ్డ్ పర్సన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మొక్క ఉపేందర్, సభ్యులు దారోజు కవిత, రాజు గౌడ్, భూలక్ష్మి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ



మేడ్చల్: ముస్లిం పండగ మీలాద్ ఉన్ నబీ పండగను మేడ్చల్‌లో నిర్వహించారు. మసీదులు, దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని హజ్రత్ జిదా షామదార్ బాబా దర్గాలో మతగురువు షబ్బర్ పాషా సర్కార్ మహమ్మద్ ప్రవక్త గురించి బోధించి ఆయన బాటలో నడవాలని కోరారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..

మేడ్చల్: స్వచ్ఛతా హీ సేవా.. స్వచ్ఛత లీగ్ ఐఎస్‌ఎల్ 2.0 కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 23వ వార్డులో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. స్వచ్ఛత కోసం విద్యార్థులచేత అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. రోడ్లపై ముగ్గులు వేసి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఏఈ జ్ఞానేశ్వర్, ఆర్‌ఓ రాంచందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.



నాగారం లోతట్టు ప్రాంతాల్లో..



నాగారం మున్సిపాలిటీలో..





రాంపల్లిలో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

ఎటు చూసినా నీరే..

కీసర: ఒక్కసారిగా కుండపోత వర్షం.. ఓ రెండు గంటల తర్వాత కాలనీలు జలమయం.. చెరువుల నుంచి భారీగా వరద నీరు కాలనీల్లోకి చేరింది. కొద్దిసేపట్లోనే లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరి అవస్థలకు గురిచేసింది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చెరువుల నుంచి పెద్దఎత్తున వరద నీరు నాగారం మున్సిపల్ పరిధిలోని లోతట్టు కాలనీలకు చేరడంతో బుధవారం రాత్రి 9 గంటల నుంచి రాంపల్లి చౌరస్తాలో ప్రధాన రహదారి పైనుంచి భారీగా వరద నీరు బీఎంఆర్, మణిఎన్‌క్లేవ్, సాయిసంజీవ, బీబీసీ కాలనీ, తిరుమల అపార్ట్‌మెంట్, తీవారి కాలనీల్లోకి ప్రవహించింది. వరద నీటికి తోడు చెత్తాచెదారం, గుర్రపు డెక్క సైతం వరద నీటిలో కొట్టుకురావడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఇళ్ల నుంచి బయటకురాలేని పరిస్థితి నెలకొంది.

ఇళ్ల వద్దకే పాలూ, నీళ్లు..

గురువారం ఉదయం పాలు, కూరగాయలు తదితర నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కూడా బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో స్థానిక కౌన్సిలర్ పంగ హరిబాబు, మున్సిపల్ సిబ్బంది సహకారంతో పలు ఇళ్లకు పాలు, కూరగాయలు, మినరల్ వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమిషనర్ రాజేంద్రకుమార్, ఇంజినీరింగ్ అధికారులు, పలువురు వరద ప్రభావిత కాలనీల్లో పర్యటించి చెత్తాచెదారం తొలగించడం, మ్యాన్‌హోళ్లను తెరిచి చెర్లపల్లి చెరువులోకి సాఫీగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. రాంపల్లి చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది వరద నీరు సాఫీగా వెళ్లే విధంగా పనులు చేపట్టడంతో గురువారం సాయంత్రం వరకు పరిస్థితి కాస్త మెరుగుపడింది.



నాగారం మున్సిపాలిటీలోని పలు లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు





ఇళ్లలోకి చేరిన వరద నీరు



గంగమ్మ ఒడికి వినాయకుడు



జవహర్‌నగర్‌లో వినాయక పూజల్లో మంత్రి మల్లారెడ్డి



ఎదులాబాద్‌లో నిమజ్జనం కోసం వినాయకుడిని తీసుకొస్తున్న చిన్నారులు



గోధుమకుంటలో రూ.1.10 లక్షలకు లడ్డూ దక్కించుకున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి



ఆనంద్‌నగర్‌లో లడ్డూ దక్కించుకున్న హరికృష్ణరెడ్డి, కార్పొరేటర్ గొడుగు వేణు



చెన్నాపురం శ్రీకృష్ణపురి కాలనీలో లడ్డూ కైవసం చేసుకున్న లక్ష్మణ్



దమ్మాయిగుడ మున్సిపాలిటీలో లడ్డూతో బాలుడు



మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో



రాంపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



ఎదులాబాద్ చెరువు సందర్శిస్తున్న సీపీ డీఎస్ చౌహాన్



ఎదులాబాద్‌లో క్రేన్ ద్వారా నిమజ్జనం

కల్యాణలక్ష్మి పేద యువతులకు వరం



మంత్రి చామకూర మల్లారెడ్డి

ఘట్‌కేసర్‌లో కల్యాణలక్ష్మి లబ్ధిదారులతో మంత్రి మల్లారెడ్డి, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, చైర్ పర్సన్ పావనీజంగయ్య

ఘట్‌కేసర్: కల్యాణలక్ష్మి పేద యువతులకు వరమని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డితో కలిసి ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మండలం, పోచారం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డ పుట్టినప్పటి నుంచి కేసీఆర్ కిట్, ఉచిత విద్య, కల్యాణలక్ష్మి, ఆసరా అందిస్తోందన్నారు. దళితబంధు పథకం లబ్ధిదారుల కోసం ఇంటింటికీ తిరిగి దరఖాస్తు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్లు మాధవరెడ్డి, రెడ్యానాయక్, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రమేష్, కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

మేడ్చల్: స్వాతంత్య్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా మేడ్చల్‌లో బీజేపీ నాయకులు జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. మున్సిపల్ పరిధిలోని కోర్టు సమీపంలో నేతలు భగత్‌సింగ్ చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులర్పించారు. నాయకులు జగన్‌గౌడ్, ప్రేందాస్, రాఘవరెడ్డి, హరి ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లోని బీజేపీ కార్యాలయంలో భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి హాజరై భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మశ్చేందర్‌రెడ్డి, సురేశ్, అశోక్‌ముదిరాజ్, వీరారెడ్డి, అనిల్‌గౌడ్, బస్వరాజ్‌గౌడ్, ప్రవీణ్, అరుణ్ పాల్గొన్నారు.



భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



ఘట్‌కేసర్‌లో భగత్‌సింగ్ జయంతి వేడుకలు

కల్యాణ మండప నిర్మాణానికి రూ.50 లక్షలు



యమ్నంపేట్‌లో కల్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

పోచారం: రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. యమ్నంపేట్‌లోని శ్రీభూనీలాసమేత రంగనాయక స్వామి ఆలయంలో నిర్మించనున్న కల్యాణ మండపానికి మంత్రి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణ మండప నిర్మాణానికి ఆలయ చైర్మన్ పోలగోని రాజేష్ రూ.10 లక్షలు, దేవాదాయ శాఖ నుంచి రూ.40 లక్షలు సమకూర్చినట్లు చెప్పారు. వీటికి అదనంగా ఎస్వైఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి రూ.లక్ష చెక్కును మంత్రి చేతులమీదుగా ఈఓ భాగ్యలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.